

ఎమ్మెల్యే పల్లాను పరామర్శిస్తున్న ఎమ్మెల్యేలు లక్ష్మిరెడ్డి, కాలేరు వెంకటేశం

## ఆస్పత్రి నుంచి ఎమ్మెల్యే పల్లా డిశ్చార్జి

**పలువురు ఎమ్మెల్యేలు, నేతల పరామర్శ**

జనగామ, జూన్ 21 (నమస్తే తెలంగాణ) : ప్రమాదవశాత్తు గాయపడి హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి శనివారం డిశ్చార్జి అయ్యారు. డాక్టర్ ఉదయ్‌కృష్ణ నేతృత్వంలోని వైద్య బృందం ఎమ్మెల్యేకు శస్త్రచికిత్స నిర్వహించిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా వైద్యులు ఎమ్మెల్యేను మరోసారి పరీక్షించి పలు సూచనలు చేశారు. గాయానికి వేసిన కుట్లు పూర్తిగా మానకపోవడంతో వచ్చే శుక్రవారం వరకు పూర్తి విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించారు. తనకు మరికొద్ది రోజులు విశ్రాంతి అవసరమైనందున నియోజకవర్గ ప్రజలు, పార్టీ అభిమానులు సహకరించాలని పల్లా క్యాంపు కార్యాలయం నుంచి విడుదల చేసిన ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

**పల్లాను పరామర్శించిన మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి**

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని శనివారం సాయంత్రం మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య, బీఆర్‌ఎస్ నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, నంద్యాల దయాకర్‌రెడ్డి తదితరులు పరామర్శించారు. అంతకు ముందు ఉదయం హైదరాబాద్‌లోని సోమాజిగూడ యశోద ఆస్పత్రిలో ఉన్న ఎమ్మెల్యే పల్లాను ఉప్పల్, అంబర్‌పేట్ ఎమ్మెల్యేలు లక్ష్మిరెడ్డి, కాలేరు వెంకటేశం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

**ఎమ్మెల్యే పల్లా త్వరగా కోలుకోవాలని పూజలు**



పూజలు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

తరిగొప్పుల : ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని కోరుతూ స్థానిక దుర్గమ్మ ఆలయంలో శనివారం బీఆర్‌ఎస్ నాయకులు పూజలు చేశారు. కార్యక్రమంలో పరుమని కొమురయ్య, సంపత్, కనకయ్య, రవి, వెంకటయ్య, సారయ్య, రాజు, కర్ణాకర్, అంజయ్య, రాజయ్య, చంద్రయ్య, ఓదేలు, కనకయ్య, వెంకటేశ్వర్లు, రాజు పాల్గొన్నారు.

## వరుణుడి కరుణ కోసం ఆలయాల్లో పూజలు



దుబ్బతండా ఆలయంలో జలాభిషేకం

పాలకుర్తి, జూన్ 21: వరుణుడి కరుణ కోసం మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు వరుణుడికి పూజలు చేస్తున్నారు. రోహిణి కార్తె లో వర్షాలు కురవడంతో రైతులు విత్తనాలు వేయగా మొలకెత్తే దశలో ఎండలు దంచి కొడుతున్నాయి. చినుకు లేకపోవడంతో దేవాలయాల్లో జలాభిషేకాలు చేస్తూ వర్షాలు కురవాలని పూజలు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
jobs Apply Now!
★ఉమ్మడి వరంగల్ జిల్లాలో 10th, ఇంటర్, డిగ్రీ పాసైనవారు అర్హులు. ఆకర్షణీయమైన జీతం రూం+భోజనం ఫ్రీ, ఇన్సెంటివ్స్ కలవు. సెల్: 7337378927, 7842425065.
NTW-337101

★ఎలాంటి విద్యార్హత లేకున్నా ఫర్వాలేదు. మంచి వాక్చాతుర్యం కలిగినవారు మా సంస్థలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం ఉన్నవారికి ఇదే మా ఆహ్వానం. 7981217883.
NT-325336

WATER PROOFING
★శ్రీ వెంకటేశ్వర వాటర్ ప్రూఫింగ్: వాటర్ లీకేజీ టెక్నిషియన్ నిర్ధారించి చేయబడును. ఓల్డ్ & న్యూ బిల్డింగ్ సొల్యూషన్స్- SS కన్స్ట్రక్షన్స్, Wgl.ప్రో, శ్రీకాంత్ 9014012652.
NTW-336940

BUSINESS OFFER
★Need Monthly Returns? Get your Own International Capital Market Trading Account. Profit Sharing/Fixed Returns, Safe & Secure. 6301859174.
NT-325295

శ్రీలక్ష్మీగణపతి రియల్ ఎస్టేట్స్
★రామన్నపేట : 97 గజాలు, 26 Laks, 60 గజాలు G+1, 204 G+2 80 Laks, 204 G+1, 1.65 Cr, 204 OPలో 65 Laks, G+2, 1.50 Cr, 97 జజాలు, 150 గజాలు, 65Laks, 450 గజాలు- G+2, 3.65 Cr, 8096104080, 9912244025, 120 గజాలు 75 Laks.
NTW-336944

CHANGE OF NAME
I, PALLEBOINA BHAGYA W/o Komuraiah, aged 54 years, R/o H.No. 3-5/2, Laxmipuram (V), Parkal (M), Hanumakonda (D), Telangana 506164. I have changed my name to PALLEBOINA BHAGYAMMA, W/o KOMURAIAH for all future purposes.

CHANGE OF NAME
★I, AYASHIA BEGUM (Old Name) R/o 19-11-73, Shambhunipet, Post Rangashaipet, Warangal, TG. I have changed my name from AYASHIA BEGUM to AASHA SULTHANA (New Name) W/o MOHAMMED AHMED KHAN for all purposes.
NTW-000

BOOK STALL & XEROX SALE
★An Reputed Book Stall & Xerox Shop for Sale. Near Nayeemnagar, Opp. to Police Head Quarters, Hanamkonda. Cont: 8074797209.
NTW-6715

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

- కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా
- జిల్లాలోని పాఠశాలలు, కార్యాలయాల్లో యోగా తరగతులపై శిక్షణ



జనగామలో నిర్వహించిన యోగాలో పాల్గొన్న కలెక్టర్



నర్మెట మోడల్ స్కూల్‌లో యోగా చేస్తున్న విద్యార్థులు



లింగాలఘనపురం కేజీబీవీలో విద్యార్థుల యోగా

జనగామ చౌరస్తా, జూన్ 21 : యోగాతో శారీరకంగా, మానసికంగా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా, అతిథులుగా అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్, వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏఎస్పీ పండేరి చేతన్ నితిన్ హాజరై యోగాసనాలతో పాటు ధ్యానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగా, ధ్యానంతో అనేక ఒత్తిళ్ల నుంచి ఉపశమనం పొందడంతో పాటు ఏకాగ్రత లభిస్తుందన్నారు. మంచి ఆరోగ్యాన్ని కలిగి ఉండేందుకు ప్రతిరోజు యోగా చేయాలన్నారు. వయసుతో సంబంధం లేకుండా ప్రతిఒక్కరూ రోజులో కొంత సమయాన్ని యోగాకు కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బందితోపాటు విద్యార్థులు, యువకులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. మరోవైపు జనగామలోని జిల్లా కోర్టు ఆవరణతో పాటు సబ్ జైల్‌లో న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి విక్రమ్ ఆధ్వర్యంలో యోగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సుచరిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శశి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సందీప, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ వెంకట్రామనర్సయ్య, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హరిప్రసాద్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ ఎం రవీంద్ర, ఏవో వాణిశ్రీ, సబ్ జైల్ సూపరింటెండెంట్ కృష్ణకాంత్, న్యాయవాదులు, యోగా మాస్టర్ సోమయ్య పాల్గొన్నారు.వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో యోగా నిర్వహించారు. శ్రీఅరబిందో హైస్కూల్‌లో విద్యార్థులతో యోగాసనాలు చేయించారు. ఈ కార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి దొంతుల శేఖర్, ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి, బన్న సతీశ్ కుమార్, చంద్రశేఖర్ పాల్గొన్నారు. నిత్యసాధన సేవా సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురూజీలు లక్ష్మయ్య, రాజు, వైకుంఠం, వెంకటేశ్వర్లు, ప్రభాకర్, అంజయ్య, సత్తయ్య, శ్రీనివాస్, యాదగిరి, వెంకన్న, సాయి, రాజు, మాతాజీ హేమ పాల్గొన్నారు.

**జిల్లావ్యాప్తంగా యోగా దినోత్సవం**

నర్మెట/బచ్చన్నపేట/జనగామరూరల్/ లింగాలఘనపురం/ రఘునాథపల్లి/దేవరుప్పుల/తరిగొప్పుల/జఫర్‌గఢ్/ చిల్పూరు, జూన్, 21 : నర్మెట మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, జడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాల, ఎస్టీ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో యోగా నిర్వహించారు. విద్యార్థులతో యోగాసనాలు వేయించి అవగాహన కల్పించినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పుష్పకుమారి తెలిపారు. బచ్చన్నపేట మండల కేంద్రంలోని సీహెచ్‌సీతో పాటు అన్ని గ్రామాల్లో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. డాక్టర్ శ్రీనివాస్ ఆద్వర్యంలో వైద్య బృందం యోగా ప్రదర్శన చేశారు. కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ప్రత్యేకాధికారి గీత విద్యార్థులతో యోగసనాలు ప్రదర్శించారు. జీసీడీవో గౌసియాబేగం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు యోగా, కరాటే, ధ్యానం చేయాలన్నారు. యోగాతో ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఆయా కార్యక్రమాల్లో డాక్టర్ సృజన, ఉపాధ్యాయులు సత్యవతి, మమత, శ్యామల, జ్యోతి, స్పందన, మంజులాదేవి, అర్చన, అస్మత్‌సుల్తానా, ఉమారాణి, సంధ్య, శ్రీలక్ష్మి, జ్యోతి పాల్గొన్నారు. జనగామ మండలంలోని గురుకుల డిగ్రీ కళాశాల, మహాత్మాజ్యోతిరావుపూలే కళాశాలలో యోగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, ఆయుశ్ డాక్టర్ రవీందర్‌గౌడ్, నోడల్ అధికారి నిరంజని, డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ అంజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రఫుల్‌కుమార్ పాల్గొన్నారు. లింగాలఘనపురం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో యోగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ రవీందర్, ఎంపీడీవో జలేందర్‌రెడ్డి, ఎంపీవో రఘురామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, కుందారంలో హైస్కూల్ హెచ్‌ఎం బిట్ల రవిశంకర్, కస్తూర్బా, మోడల్‌స్కూల్స్‌లో స్పెషలాఫీసర్లు అన్నపూర్ణ, సునీత పాల్గొన్నారు. రఘునాథపల్లి మండల కేంద్రంతోపాటు కోమల్ల పీహెచ్‌సీ, ఆయా పాఠశాలల్లో యోగ దినోత్సవం నిర్వహించారు. మండల వైద్యాధికారి స్రవంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి పల్లె దవాఖానలో వైద్యురాలు జెస్సిక నేతృత్వంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు యోగా చేశారు. ధర్మాపురం అంగన్‌వాడీ సెంటర్‌లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వడ్లకొండ సావిత్రి మహిళలతో, ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లు విద్యార్థులతో యోగా చేయించారు తరిగొప్పుల మండల కేంద్రంలోని పాఠశాలలో హెచ్‌ఎం బానోత్ రవీందర్ నేతృత్వంలో విద్యార్థులతో యోగా నిర్వహించారు. పీహెచ్‌సీలో మెడికల్ ఆఫీసర్ ప్రశాంత్, పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి భాగ్యలక్ష్మి, వేర్వేరు కార్యక్రమాల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భూక్య రంగమ్మ, ఏఎన్‌ఎం వసంతరాణి, యోగ ట్రైనర్ సిద్దారెడ్డి పాల్గొన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన, కార్యాలయాలతోపాటు గ్రామాల్లోని పాఠశాలల్లో యోగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఇన్‌చార్జి హెచ్‌ఎం అంజిరెడ్డి, అకాడమిక్ ప్రిన్సిపాల్ కే రాజు, ఏఎన్‌ఎంలు కుంభం.రాజ్యలక్ష్మి, రేఖ, అంగన్‌వాడీ టీచర్ మంజుల పాల్గొన్నారు. జఫర్‌గఢ్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాలతోపాటు కూనూరు, తమ్మడపల్లి(జీ), హిమ్మత్‌నగర్, తిడుగు పాఠశాలల్లో విద్యార్థులు యో గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి విష్ణు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు. చిల్పూరు మండలంలోని పాఠశాలల్లోనూ యోగా తరగతులు కొనసాగించారు.



బచ్చన్నపేట కేజీబీవీలో విద్యార్థులతో గౌసియాబేగం

## కాంగ్రెస్ నేత పృథ్వీరెడ్డి ఇల్లు కూల్చివేతకు యత్నం

**అసమ్మతి వాదులపై ఝాన్సీరెడ్డి ప్రతీకారం**



సింగరాజుపల్లిలో కూల్చాలని నిర్ణయించిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయ గదులు

దేవరుప్పుల, జూన్ 21: మండలంలోని సింగరాజుపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, ఉస్మానియా యూనివర్సిటీ తెలంగాణ ఉద్యమ జేఏసీ నేత ఇప్ప పృథ్వీరెడ్డి ఎన్నికల సమయంలో తన ఇంటి ముందు అనుమతులు లేకుండా నిర్మించిన రెండు గదుల ఇల్లును కూల్చివేయాలని అధికారులు నిర్ణయించారు. ఎన్నికల సమయంలో ఈ గదులు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా ఉండగా అప్పట్లో పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి దీనిని ప్రారంభించారు. ఝాన్సీరెడ్డి ఒంటెద్దు పోకడలను కొద్దిరోజులుగా పృథ్వీరెడ్డి వ్యతిరేకిస్తూ పత్రికాముఖంగా, సోషల్ మీడియాలో ప్రకటనలు చేశారు. దీనిపై పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి, ఏఐసీసీ నాయకురాలు మీనాక్షి నటరాజన్‌కు, ఢిల్లీ పెద్దలకు ఫిర్యాదు చేశారు. ఝాన్సీరెడ్డికి టీ-పీసీసీ ఉపాధ్యక్ష పదవి ఇవ్వడం సరికాదని, ఆమెకు భారత పౌరసత్వం లేదని మీనాక్షీ నటరాజన్‌కు మరోమారు లేఖ రాశారు. దీనిని దృష్టిలో పెట్టుకున్న ఝాన్సీరెడ్డి ప్రతీకార చర్యలకు పూనుకుందని తెలిసింది. ఇప్పటికే దేవరుప్పుల మండలంలో కాంగ్రెస్ అసమ్మతివర్గం నాయకుడు పెద్ది కృష్ణమూర్తి ఉండగా, మరో నాయకుడు ఇప్ప పృథ్వీరెడ్డి తయారవడం ఆమెకు మింగుడుపడడం లేదు. వీరిని దారికి తెచ్చేందుకు పృథ్వీరెడ్డి నిర్మించిన రెండు గదుల కాంగ్రెస్ కార్యాలయాన్ని కూల్చివేయాలని సంబంధిత అధికారులకు లోపాయికారిగా సూచించారని తెలిసింది. పృథ్వీరెడ్డికి ఇప్పటికే నోటీసులు ఇచ్చిన ఎంపీవో సురేశ్‌కుమార్ శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాలతో డీఎల్‌పీవో వెంకట్‌రెడ్డి నేతృత్వంలో ఈ గదులను కూల్చేందుకు సమాయత్తమయ్యారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు పార్టీలతీతంగా అధికారుల చర్యలను తప్పుబట్టారు. కాంగ్రెస్ నాయకులు ఝాన్సీరెడ్డితో మాట్లాడారు. మరోవైపు బీఆర్‌ఎస్ నాయకులు ఈ చర్యలను ఖండించారు. ఇవి ఫ్రాక్షన్ రాజకీయాలను తలపిస్తున్నాయన్నారు. పృథ్వీరెడ్డి ఇల్లు కూల్చివేస్తే గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తేలా ఉన్నాయని అధికారులు భావించారు. అయితే ఇది ఝాన్సీరెడ్డి నిర్ణయమో, లేక జిల్లా కలెక్టర్ నిర్ణయమో కానీ ఎట్టకేలకు కూల్చివేతను వాయిదా వేస్తున్నట్టు ఎంపీవో సురేశ్‌కుమార్ తెలిపారు. దీంతో సింగరాజుపల్లిలో తాత్కాలికంగా ఉద్రిక్తతకు తెరపడింది.

## పేదలకు కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్యం

బచ్చన్నపేట, జూన్ 21 : గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు సైతం కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు, బీఆర్‌ఎస్ నాయకుడు చల్లా శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పడమటికేశ్వాపూర్‌లో వాస్విక్ ఫౌండేషన్, మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ల బృందం గ్రామ ప్రజలకు జనరల్ చెకప్, స్త్రీలకు సంబంధించిన వ్యాదులు, చర్మ, చెవి, గొంతు, ఊపిరితిత్తులు. వెన్నుపూస, గుండె టెస్ట్, చిన్న పిల్లలకు వైద్య పరీక్షలు, బీపీ, షుగర్ ఎమ్మారై, సీటీ స్కానింగ్ నిర్వహించారు. అనంతరం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నరేశ్‌కుమార్, వైస్‌చైర్మన్ భాస్కర్‌రెడ్డి సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. వాస్విక్ బృందాన్ని ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఆముదాల భూపాల్‌రెడ్డి, గోపాల్, పంచాయతీ కార్యదర్శి నరేశ్, కారోబార్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 21 : ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆర్డీవో డీఎస్ వెంకన్న అన్నారు. శనివారం శివునిపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నంబరు 46లో కొందరు రైతులు భూమిని ఆక్రమించుకున్నారని ఫిర్యాదు రావడంతో తహసీల్దార్ వెంకటేశ్వర్లుతో కలిసి సర్వే చేయించారు. సుమారు ఎకరం భూమి కబ్జాకు గురైనట్లు తేలిందని, ఆక్రమణదారుల నుంచి స్వాధీనం చేసుకుని హద్దులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐలు శ్రీకాంత్, సతీశ్, డివిజనల్ సర్వేయర్ రాజు, ఇన్‌చార్జి మండల సర్వేయర్ నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## 25న మార్కెట్‌లో బిగ్ కవర్ షెడ్ ప్రారంభం

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 21 : మండలంలోని శివునిపల్లి వ్యవసాయ మార్కెట్‌లో రూ.2 కోట్లతో నిర్మించిన బిగ్ కవర్ షెడ్‌ను ఈ నెల 25న ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభిస్తారని మార్కెట్ చైర్‌పర్సన్ జూలుకుంట్ల లావణ్యాశిరీష్ రెడ్డి తెలిపారు. శనివారం మార్కెట్ డైరెక్టర్లతో సమావేశం ఆమె మాట్లాడుతూ స్టేషన్ ఘన్‌పూర్ నుంచి పాలకుర్తి రోడ్డు వైపు షాపింగ్ కాంప్లెక్స్, మార్కెట్ కార్యాలయంపై కమ్యూనిటి హాల్ ఏర్పాటుకు తీర్మానం చేసినట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, మార్కెట్ సెక్రటరి జన్ను భాస్కర్ పాల్గొన్నారు.

## నేడు హైదరాబాద్‌లో జేఏసీ ఉద్యోగ సంఘాల సమావేశం

బచ్చన్నపేట, జూన్ 21 : గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అన్ని ఉద్యోగ సంఘాలు జేఏసీగా ఏర్పడిన నేపథ్యంలో ఆదివారం హైదరాబాద్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర నాయకులు కాళ్ల ప్రభాకర్, మురళి, శ్రీనివాస్ శనివారం వెల్లడించారు. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న సుమారు 50 వేల మంది ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్‌తో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. గ్రీన్ చానల్ ద్వారా వేతనాలు చెల్లించాలన్నారు.

## ఖిలాషాపురం ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్స్‌ఫుల్





పాఠశాలలో నో అడ్మిషన్ బోర్డు ఏర్పాటు చేసిన యాదవరెడ్డి

రఘునాథపల్లి, జూన్ 21: మండలంలోని ఖిలాషాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో(ఎంపీపీఎస్) అడ్మిషన్లు నిలిపివేస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆలేటి యాదవరెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులతో పాటు గ్రామస్తులు పూర్తి స్థాయిలో సహరించారని తెలిపారు. గత సంవత్సరం 44 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందగా, ఈసారి 126 మంది విద్యార్థులు ఆయా తరగతుల్లో చేరారని యాదవరెడ్డి తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తుండడంతో తల్లి దండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తున్నారని ఆయన వివరించారు. మరికొంత మంది విద్యార్థులను చేర్పించేందుకు వస్తున్నా తరగతి గదులు సరిపోవడం లేదన్నారు. విద్యాశాఖ అధికారులు స్పందించి అదపసే గదులు నిర్మిస్తే విద్యార్థుల సంఖ్య పెంచవచ్చన్నారు.

## డ్రగ్స్‌కు అలవాటుపడితే జీవితం అంధకారం : డీసీపీ



స్టేషన్‌ఘన్‌పూర్‌లో మాట్లాడుతున్న రాజమహేంద్రనాయక్

స్టేషన్ ఘన్‌పూర్/చిల్పూరు, జూన్ 21 : చదువుకునే వయసులో డ్రగ్స్‌కు అలవాటు పడితే తనతోపాటు, కుటుంబానికి, సమాజానికి హాని కలుగుతుందని జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్ అన్నారు. జూన్ 26వ తేదీ ప్రపంచ మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఈ నెల 20 నుంచి 26 వరకు డ్రగ్స్ వ్యతిరేక వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈనేపథ్యంలో శనివారం డివిజన్ కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో రాజమహేంద్రనాయక్ మాట్లాడారు. డ్రగ్స్‌కు అలవాటుపడితే జీవితం చీకటి మయం అవుతుందన్నారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ భీంశర్మ, సీఐ వేణు పాల్గొన్నారు. చిల్పూరు మం డలం పల్లగుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాదక ద్రవ్యాల నివారణపై పోలీసులు అవగాహన కల్పించారు. హెచ్‌ఎం వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా ఎస్సై నవీన్‌కుమార్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పీఎస్సై మహేశ్ పాల్గొన్నారు.

**విద్యార్థులు చదువులో రాణించాలి : ఎస్సై**

దేవరుప్పుల/నర్మెట : విద్యార్థులు పట్టుదలతో చదువుకుని రాణించాలని, వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్సై సృజన్‌కుమార్ అన్నారు. దేవరుప్పులలోని కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం డ్రగ్స్‌తో కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ సుకన్య పాల్గొన్నారు. నర్మెటలోని మోడల్ స్కూల్‌లో నిర్వహించిన సమావేశంలో ఎస్సై నైనాల నగేశ్ మాట్లాడారు. విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ పుష్పకుమారి, ట్రైనీ ఎస్సై రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

రఘునాథపల్లి, జూన్ 21: మండలంలోని లక్ష్మితండాకు చెందిన భవన నిర్మాణ కార్మికుడు బానోత్ చందు అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాసమల్ల కొమురయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి రూ.2500 ఆర్థిక సాయం అందించారు. త్వరలోనే సంఘం నుంచి రూ.1.30 లక్షలు సాయం అందించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బానోత్ లింగ్యా, రవీందర్, పయ్యావుల కుమార్, బీమా, మోహన్, మహేందర్, నర్సింహ పాల్గొన్నారు.

**ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ పనుల ప్రారంభానికి ఏర్పాట్లు**

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 21 : డివిజన్ కేంద్రంలో రూ.25 కోట్లతో నిర్మించే ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్ పనుల ప్రారంభానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 25న ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో శనివారం స్థానిక ఆర్డీవో డీఎస్ వెంకన్న, విద్యుత్ శాఖ డీఈ రాంబాబు ఏర్పాట్లను పరిశీలించారు. వారి వెంట ఏఈ శంకర్, మాజీ జడ్పీటీసీ స్వామినాయక్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు రాజేశ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి


## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

కొడకండ్ల, జూన్ 21 : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. మండల కేంద్రంతోపాటు ఏడునూతుల, నర్సింగపురం, రేగుల, రంగాపురం, మొండ్రాయి గ్రామాల్లో బుధవారం ఆమె పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మండల కేంద్రంలోని రైతువేదికలో 73 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఇదిలా ఉండగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు కుర్చీలు లేక ఎండలోనే నిలబడి నానా ఇబ్బందులు పడ్డారు. పలు గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి ఏర్పడినా ఎమ్మెల్యే పట్టించుకోలేదని పలువురు వాపోయారు.

## నర్మెట మాజీ ఎంపీపీ భర్త మృతి

నర్మెట, జూన్ 21: ఉమ్మడి నర్మెట మండల మాజీ ఎంపీపీ ఇమ్మడి శోభారాణి భర్త ఇమ్మడి మహేందర్(45) అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతిచెందారు. మృతదేహానికి డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి, మండల అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ పూలమాల వేసి నివాళులర్పించారు. వారి వెంట నాయకులు వంగ భూపాల్‌రెడ్డి, ఉమాకర్, పర్శరాములు, నర్సింహులు తదితరులు ఉన్నారు.

## భూభారతి చట్టం అమలుపై ఆర్డీవో సమీక్ష




అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీవో వెంకన్న

జఫర్‌గఢ్, జూన్ 21 : మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులపై స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవో డీఎస్ వెంకన్న శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. వివిధ భూసమస్యలపై 850 దరఖాస్తులు రాగా వీటిని ఆన్‌లైన్ చేయాలని వెంకన్న కోరారు. ఆయా గ్రామాల్లో మూడు టీమ్‌లుగా ఏర్పడి క్షేత్రస్థాధలో పరిశీలించాలన్నారు. ఆగస్టు 14 నాటికి భూ భారతిలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం(ఎన్‌ఎఫ్‌బీఎస్)పై మాట్లాడారు. తెల్ల రేషన్ కార్డు ఉండి కుటుంబ యజమాని చనిపోతే రూ.20 వేలు సాయం అందించే ఈ పథకానికి 61 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శంకరయ్య, డీటీ అనిల్‌బాబు పాల్గొన్నారు.

# జయశంకర్ సార్ ఆశయాలను సాధించాలి

**వర్ధంతి సభల్లో నాయకులు**





పాలకుర్తి, దేవరుప్పులలో జయశంకర్ సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విశ్వబ్రాహ్మణ, బీఆర్‌ఎస్ నాయకులు

పాలకుర్తి, జూన్ 21: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలను సాధించాలని పలువురు కోరారు. జయశంకర్ వర్ధంతి సందర్భంగా శనివారం మండల కేంద్రంలో విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు అబ్బోజు యాకస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం పరితపించిన వ్యక్తి జయశంకర్ సార్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారోజు భిక్షపతి, గాందారి సంపత్, మారోజు ఉపేంద్రాచారి, గుడిపెల్లి జలేందర్, కాసోజు శుక్లాచారి, మారోజు సతీశ్, హరికృష్ణ, రాసమల్ల సంతోష్, ప్రశాంత్ పాల్గొన్నారు.

**దేవరుప్పులలో..**

దేవరుప్పుల : తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ సార్ ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలని బీఆర్‌ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా శనివారం మండలంలోపి సింగరాజుపల్లిలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు తీగల దయాకర్, నాయకుడు పల్లా సుందరరాంరెడ్డి నేతృత్వంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీఏసీఎస్ చైర్మన్ లింగాల రమేశ్‌రెడ్డి, వైస్ ఎం పీపీ కత్తుల విజయ్‌కుమార్, నాయకులు కారుపోతు ల భిక్షపతి, కొల్లూరు సోమ య్యా, కత్తుల సోమిరెడ్డి, మేకపోతుల నర్సింహ, కుతాటి నర్సింహులు, వడ్లకొండ పద్మయ్య చిన బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.